నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 19 మార్చి 2024 12పేజీలు



# తెలంగాణను దోచుకున్నవారిని వదిలిపెట్టం

2 లో..





- దేశంలో కుటుంబ పాలనలతోనే భారీ కుంభకోణాలు
- బిఆర్ఎస్ కాంగ్రెస్ తెర వెనుక కుమ్మక్కు
- కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటిఎం
- ఇక్కడి డబ్బులను ఢిల్లీకి చేర్చుతోంది
- బీఆర్ఎస్ దోపిడీపై మౌనమెందుకు
- లిక్కర్ స్కామ్ లో గులాబీ పార్టీ నుండి కాంగ్రెస్‌కు కమీషన్లు

సూర్య జగిత్యాల



## పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- పదో తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

పదో తరగతి పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మొదటి రోజు కరీంనగర్ పట్టణంలోని జ్యోతినగర్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాల, మంకమ్మ తోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ధన్గర్ వాడి) లో పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో మొత్తం ఎంత మంది (మిగతా 2లో)

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

సూర్య వేములవాడ

- గుడి చెరువు పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..



## పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణ...

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పది పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలిపారు సోమవారం రంగంపల్లిలని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా (మిగతా 2లో)

# తెలంగాణను దోచుకున్న వారిని వదిలిపెట్టం



**సూర్య జగిత్యాల**

తెలంగాణ ను దోచుకున్నవారిని వదిలిపెట్టమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయం మైదానంలో సోమవారం ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో జరిగిన భారీ కుంభ కోణాలు అన్ని కుటుంబాల పాలనలలోనే జరిగాయని ఆరోపించారు. 2 జి స్ప్రెక్టం నుండి మొదలుకొని కాళేశ్వరం వరకు కుటుంబాల పాలనలోనే అన్ని కుంభ కోణాలు జరిగాయన్నారు.తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ ద్రోహం చేస్తే కాంగ్రెస్ నాశనం చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలను దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను ఏటీఎంగా మార్చుకుందని ఆరోపించారు. తెలంగాణ డబ్బు ఢిల్లీ చేరుతోందని,ఒక దోపిడీదారు మరో దోపిడీదారుపై పోరాడలేరని ప్రజలకు తెలుసన్నారు.తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టిస్తారు ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల పండగమొదలైందని, తెలంగాణ ప్రజలుసరికొత్త చరిత్రను లిఖించబోతున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి మద్దతు రోజురోజుకు పెరుగుతోందని, మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్,బీఆర్ఎస్ కొట్టుకుపోతాయన్నారు. భారత్ అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటువేయాలని, ఎన్డీఏకి 400 సీట్లుదాటాలని తెలుగులో మాట్లాడారు. బీఆర్ఎస్ దోపిడీపై కాంగ్రెస్ ఎందుకుమౌనం వహిస్తోందని ప్రశ్నించారు.కాళేశ్వరం దోపిడీని కాంగ్రెస్ ప్రశ్నించడమానేసిందని విమర్శించారు. జగిత్యాలలో తనకు ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపంలా కన్పిస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భారీ అవినీతికి పాల్పడిందంటూ, అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కెసిఆర్ కుమార్తె కవిత కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ఈ స్కామ్ లో ఆమెకు భాగస్వామ్యం ఉందని, అవినీతికి ఎవరు పాల్పడినా సహించబోనని, ఎంతటి పెద్దవారైన జైలుకు పంపుతానని తేల్చి చెప్పారు. జూన్ 4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. విపక్షాల ఇండియా కూటమిలో ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటు న్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ విపక్షాల అనైక్యత ఆ సభలో కనిపించిందన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు. శక్తిని ఎవరైనా నాశనం చేయగలరా, శక్తిని వినాశనం చేస్తానని ఎవరైనా అంటారా అని మోదీ ప్రశ్నించారు.శక్తి వినాశనం చేసేవాళ్లకు శక్తి పూజ చేసే వాళ్లకు మధ్య పోరాటం జరుగుతుందని పేర్కొన్నారు. శక్తి రూపంలో మహిళలు తనను ఆశీర్వదిం చేందుకు వచ్చారని, ఇది తన భాగ్యమని తెలిపారు. శక్తి స్వరూపులైన ప్రతి మాత, సోదరి, కుమార్తెలకు తాను పూజారినని చెప్పారు.శక్తి స్వరూపులైన మహిళల రక్షణ కోసం తాను ప్రాణాలు అర్పించేందుకు సిద్దంగా ఉన్నానని పేర్కొన్నారు. తాను భారతమాత పూజారినని పేర్కొన్నారు. చంద్రయాన్ విజయవంతమైన ప్రాంతాన్ని కూడ శివశక్తి అని పేరు పెట్టుకున్న విషయాన్ని మోడీ గుర్తు చేశారు. శక్తిని నాశనం చేసేవారికి, శక్తిని పూజించేవారికి మధ్య పోరాటం సాగుతుందన్నారు. కాళేశ్వరం అవినీతి విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కయా ్యయని విమర్శించారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ ఒకరినొకరు కాపాడుకుం టున్నాయని దుయ్య బట్టారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి శ్రీనివాస్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ నా తమ్ముళ్లు అని సంబోధించారు. టెక్నాలజీ వినియోగించి ఆయన తెలుగులో మాట్లాడారు. ట్విట్టర్(ఎక్స్) వేదికగా 'నమో ఇన్ తెలుగు'డౌన్లోడ్ చేసుకోవాలని ప్రజలను కోరారు. ఏమైనా తప్పులు ఉంటే నాకు చెప్పండి, మీరు నా టీచర్లు, నాకు తెలుగు నేర్పిస్తారా అని వ్యాఖ్యానించారు. తెలంగాణలోని ప్రతి మొబైల్లో మోడీ ఉండాలి, మీ మొబైల్ ఫ్లాష్ లైట్లు ఆన్ చేసి నాకు అండగా ఉంటానని గ్యారెంటీ ఇవ్వండని కోరారు.

**ఆకట్టుకున్న ప్రధాని తెలుగులో ప్రసంగం**

నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం' అంటూ ప్రధాని ప్రారంభించిన ప్రసంగం విని వేలాదిగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు మోడీ...మోడీ అంటూ నినాదాలు చేశారు. ముందుగా భారత్ మాతాకీ జై, జై శ్రీ రామ్ అని మోడీ తన ప్రసంగాన్ని ప్రార ంభించారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సూర్య వేములవాడ**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, వైద్య సిబ్బంది చిత్త శుద్ధితో, నిబద్ధతతో అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వేముల వాడ ఏరియా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిలో ఆట వస్తువులు, సౌకర్యాలు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి నుంచి నేరుగా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ కు వెళ్లి అక్కడ ఎలా రిజిస్ట్రేషన్ చేస్తున్నారో చూశారు. ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసే విధానాన్ని చూసి, రోగులతో మాట్లాడారు. గర్భిణీలకు అందుతున్న సేవలు నెల వారి టార్గెట్ లు , అచీవ్మెంట్ లు ,ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ప్రసవాల సంఖ్య , హాజరు , సెలవు వివరాలు వంటి తదితర అంశాల పై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఒక గర్భిణీ తో మాట్లాడి, ఆమె మెడికల్ రిపోర్ట్స్ పరిశీలించి,సేవలు ఎలా అందుతున్నాయి అని వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. గర్భిణీలకు వ్యాయామం, ఆరోగ్య అవహాహన కల్పించే గదిని పరిశీలించి, మందులు పంపిణీ చేసే విధానాన్ని చూశారు. అనంతరం గుడి చెరువు లో కొనసాగుతున్న పనులను పరిశీలించి పనులను వేగ వంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, డి.ఎం.& హెచ్. ఓ సుమన్ మోహన్ రావు, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ మహేష్ రావు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లి పెద్ద చెరువు నీళ్లు వృధా చేస్తున్న వైనం

**- రాత్రి సమయంలో చెరువు తూములను విప్పుతున్న కొంతమంది అగాంతకులు - నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

**సూర్య ముత్తారం**



భారీగా నీరు వృధాగా పోతుందని ఇలానే జరుగుతే వచ్చే వరి పంటకు కూడా నీరు అందదని పంటలు పండవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముత్తారం మండలం పారుపల్లి పెద్ద చెరువు కింద ఉన్న వందలాది ఎకరాల పంట పొలాలకు పారుపల్లి చెరువు నిండుగా ఉండడంతో చెరువు కింద ఉన్న వందల ఎకరాల పంట పొలాలు పండుతున్నాయి. కొంతమంది అగాంతకులు రాత్రి వేళలో చెరువు తూములను లేపుతూ తూముల ద్వారా అధికంగా నీళ్లను చెరువు నుండి బయటికి వెళ్లదీస్తున్నారు. ఇప్పటికి వారం రోజుల నుండి చెరువుతూముల ద్వారా వృధాగా భారీగా నీరు పోతుందని గమనించిన రైతులు ఎవరికి చెప్పినా రైతుల గోస ఎవరు పట్టించుకోవడం లేదని నీరు మరికొన్ని రోజులు ఇలానే వృధాగా పోతే వచ్చే పంటను పండించుకోవడానికి రైతులకు చాలా ఇబ్బంది అవుతుందని అసలు పంటలకు నీరు అందదని రైతులు సోమవారం రోజున పారుపల్లి చెరువు తూము నుండి వచ్చే కాలువలో దిగి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్యాల శంకర్, బండ రాజిరెడ్డి, మార్త శంకర్, పింగిలి దేవేందర్ రెడ్డి, అమ్ము శ్రీనివాస్ తదితర రైతులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణ...

(మొదటి పేజి తరువాయి)

జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతించబోమని స్పష్టం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 45 పరీక్ష కేంద్రాలలో సోమవారం తెలుగు పరీక్షకు 7725 విద్యార్థులకు గాను 7716 మంది విద్యార్థులు హాజరుగాక 99.9 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

## పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజి తరువాయి)

విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.. మొదటి రోజు ఎంత మంది హాజరయ్యారు.. కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై చీఫ్ సూపరిండెంట్లను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ఎలాంటి తప్పుదాలకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రశ్న పత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెయింట్ ఆల్ఫ న్స్ పాఠశాలలో దివ్యాంగులు పరీక్ష రాస్తున్న గదిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వారు పరీక్ష రాసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది రాస్తున్నారని తెలుసుకున్నారు. ఆయా చోట్ల ఫ్లయింగ్ స్కాడ్ అధికారులు వేణు కుమార్, బీ రమేశ్ బాబు, చీఫ్ సూపరిండెంట్లు మోహన్ రెడ్డి, ప్రమోద, డివో లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## మాడంపల్లి శివారులో వివాహిత అనుమానాస్పద మృతి

**సూర్య మల్యాల**



మల్యాల మండలం మాడంపల్లి గ్రామం శివారులో వివాహిత అనుమానాస్పద మృతి స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేటకు చెందిన కారిపే అంజలి (22) గత మూడు రోజుల క్రితం తన అమ్మమ్మ ఇంటికి జగిత్యాలకు వచ్చినట్టు సమాచారం. గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన కొల్లూరి నరేష్ 25 మాడంపల్లిగ్రామం శివారులో గొంతు నులిమి హత్య చేసినట్టు గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్టు సమాచారం గొల్లపల్లి పోలీసులు మల్యాల పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు ఈ హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## మోడీ సభలో సైడ్ లైట్స్

**సూర్య జగిత్యాల**



మోడీ 39 నిమిషాల 58 సెకన్లు సభలో ఏకదాటిగా మాట్లాడారు. విఐపిలకు, ప్రజలకు వేరు వేరుగా భారీకెడ్లు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. మహిళలు శక్తి స్వరూపినీలు అని మోడీ ప్రసంగిస్తుండగా గ్యాలరి లో అమ్మవారి వేష దారణలో ఉన్న కోరుట్ల మండలం వెంకటాపూర్ కు చెందిన చిన్నారిని చూస్తూ శక్తి స్వరూపిని తనను ఆశీర్వదిస్తుందని పేర్కొనడంతో ఒక్కసారిగా మీడియా కెమెరాలు అన్ని ఆ పాప వైపు తిరిగాయి. మీడియా కు కేటాయించిన గ్యాలరిలో సామాన్యులు ప్రవేశించి కుర్చీలు ఆక్రమించడంతో మీడియా ప్రతినిధులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. సభ ముగిసిన తర్వాత తిరిగి వెళ్లే క్రమంలో దొంగలు తమ చేతివాటం ప్రదర్శించి పలువురి జేబుల్లో పర్సులు కొట్టేశారు. ఓ చైన్ స్నాచర్ మహిళ మేడలో చైన్ లాగి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. సభకు వచ్చిన వారు ఫ్యాన్‌లు లేకపోవడంతో ఉక్కపోతను భరించలేకపోయారు త్రాగు నీటి ఏర్పాట్లు చేయకపోవడంతో దాహాంతో అలమటించారు. కొందరు అభిమానులు చిన్నపిల్లలను తీసుకుని రావడంతో క్రిక్కిరిసి పోయిన సభా ప్రాంగణం లో ఇబ్బందులు పడ్డారు. మోడీ రాక ముందు మాట్లాడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ ప్రసంగాలకు ప్రజల అరుపులు, నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లి పోయింది.

# ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

సూర్య, వీణవంక

ఆకాల వర్షాలతో నష్టపోయిన మండల రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీణవంక మండలంలోని ఎలబాక గ్రామాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ లు స్థానిక రైతులతో కలిసి నష్టపోయిన మొక్కజొన్న, వరి పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించడానికి సర్వే కార్యక్రమాలు చేపట్టాలని, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కూడా పంట నష్టపరిహారం ఇప్పటి వరకు చెల్లించలేదని, ఒక్కొక్క ఎకరానికి



50 వేల నష్టం జరిగిందని, ప్రభుత్వం కొత్తగా మద్దతు ధరలను కూడా ప్రకటించవలసి ఉంది కాబట్టి ఎకరానికి వరికి క్వింటాల్ కు రూ. 3200 చెల్లిస్తామని చెప్పి హామీ ఇచ్చిందని, ఎన్నికల సందర్భంగా దాన్ని బహిరంగంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారంగా పెట్టుబడికి రెండింతలు రైతులకు సహాయం చేయాల్సి ఉందని, ఆ రకంగా మద్దతు ధరలు ప్రకటించాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వాలు మారినా.... పార్టీలు మారిన.... రైతుల జీవన విధానంలో మార్పు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ నూటికి 61 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, దానికి నిధులు కేటాయించాలని, రైతులకు వ్యక్తిగత భీమా సౌకర్యాలు కల్పించాలని, పంట నష్టం జరిగిన వెంటనే చెల్లింపులు జరిగేలా చూడాలని, కల్తీ పురుగు మందులు, కల్తీ విత్తనాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రులు జోక్యం చేసుకొని నష్టపరిహర విషయంలో నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మూదం బుచ్చయ్య, రోండ్ల ఐలయ్య, మడికొండ ఎల్లయ్య, మాడ తిరుపతి రెడ్డి, నూగిల శంకర్, పోల్ రాజు, పూదరి శ్రీనివాస్, తేడ్ల శంకర్, తేడ్ల సతీష్, మూదం తిరుపతి, ఎలావేణి కుమార్, జెల్ల తిరుపతి, రోండ్ల జగ్గులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సుడా ఛైర్మన్ ను కలిసిన నాయకులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



నూతనంగా సుడా ఛైర్మన్ గా నియమితులైన కోమటి రెడ్డి నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపినారు.వీరిలో కరీంనగర్ మాజీ వైస్ ఎంపీపీ నిమ్మల అంజయ్య, జిల్లా ఎస్సెటీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుండా మల్లేశం ముదిరాజ్ ,సినీయర్ నాయకులు మూల జైపాల్, కాజీపూర్ మాజీ సర్పంచ్ సుంకే రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కన్స్యూమర్ ఆక్టివిస్ట్‌గా వరాల జ్యోతి



సూర్య కరీంనగర్ ప్రతినిధి

అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియగదారుల హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ అధ్యక్షతన జరిగిన నేషనల్ మీట్ లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు అధ్వర్యంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు చిగుర్ల రాజు, మహిళ విభాగం అధ్యక్షు రాలు వరాల జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ రాజు పాల్గొనటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 2023-24 సంవత్సరానికి గాను ఉత్తమ కన్స్యూమర్ ఆక్టివిస్ట్ గా జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ చేతుల మీదుగా చిగుర్ల రాజుకి, వరాల జ్యోతికి, కొయ్యడ రాజుకి ప్రశంసా పత్రం అందజేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మహిళ విభాగం సభ్యులు, మెయిన్ బాడీ సభ్యులు అందరూ పాల్గొనటం జరిగింది.

## తెలంగాణ ఉద్యమంలో అసువులుబాసిన విద్యార్థి రాజేష్ కు ఘన నివాళులు

సూర్య తిమ్మాపూర్



తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ సమయంలో కరీంనగర్ జిల్లా చెందిన మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామానికి చెందిన సుధగోని రాజేష్ విద్యార్థి తెలంగాణ ఉద్యమం జరిగే సమయంలో తెలంగాణ వస్తదో రాదని సుద గోని రాజేష్ గౌడ్ , సూసైడ్ చేసుకోని చనిపోవడం జరిగింది. సోమవారం 13వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థి తల్లి తండ్రులు సుధాగోని కుమారస్వామి - నిర్మల , వారి చెల్లెలు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మల్యాల రాములు గౌడ్, జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం తిమ్మాపూర్ మండల్ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి గోపగాని నవీన్ గౌడ్, నాయకులు తళ్లపల్లి కిరణ్ గౌడ్, పడాల శంకరయ్య గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సింగం నరసయ్య గౌడ్, గౌడ సంఘ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిదులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంఎస్పీ నూతన కమిటీల ఎన్నిక



సూర్య, హుజురాబాద్

మహాజన సోషలిస్టు పార్టీ హుజురాబాద్ ప్రాంత నూతన కమిటీలను సోమవారం ఏర్పాటు చేసినట్లు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా కనుకులగిద్ద గ్రామానికి చెందిన ఆళ్ళ కేశవులు, ఎంఎస్పీ హుజురాబాద్ మండల కన్వీనర్ గా సిర్సపల్లి గ్రామానికి చెందిన తునికి భాస్కర్, కో కన్వీనర్లు గా బొడ్డు సంపత్, కల్వల వీరస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, రేణిగుంట సాగర్, ఇంజం వెంకటస్వామి, బొరగాల సారయ్య, తుంగ ఆంజనేయులు, దేవునూరి రవీందర్, రొంటాల రాజ్ కుమార్, మోరే సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిటియు మండల ప్రధాన కార్యదర్శిగా తోట వేణుగోపాల్ నియామకం

సూర్య, జమ్మికుంట రూరల్



తెలంగాణ టీచర్స్ యూనియన్ (టిటియు) జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శిగా జమ్మికుంటకు చెందిన తోట వేణుగోపాల్ ను నియమిస్తూ ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి, గంప చంద్రశేఖర్ లు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మడిపల్లిలో ఎస్జీటి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తోట వేణుగోపాల్ గత కొన్ని సంవత్సరాలుగా సంఘానికి చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిని ఇవ్వడం జరిగిందని అన్నారు. వేణు గోపాల్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## ఘనంగా టీ ఎంకేజేఎఫ్ క్యాలెండరును ఆవిష్కరించిన పుట్టమధు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్టమధు అన్నారు. సోమవారం నగరంలోని ఆయన నివాసంలో తెలంగాణమున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం క్యాలెండర్ 2024ను ఆవిష్కరించి మాట్లాడారు. వార్తా కథనాల కోసం జర్నలిస్టులు తీవ్రంగా శ్రమిస్తున్నారని అభినందించారు. ప్రభుత్వ , ప్రైవేట్ కార్యక్రమాలను తమ వార్తల ద్వారా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులకు ఎల్లవేళల అండగా ఉంటామని తెలిపారు. ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు ఎనలేనివి అన్నారు.సమాజంలో అవినీతి వెలికితీయడంలో ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, నూదల వెంకట రమణ పటేల్, రాష్ట్ర కార్యదర్శి కామినేని మధుసుధన్ పటేల్, హరికృష్ణపటేల్, సుగుణకర్పటేల్, రవిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేసిన శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గ దేవాలయ కమిటీ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పట్టణం 26వ డివిజన్ కిసాన్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ దేవాలయ కమ్యూనిటీ భవనం కోసం ఎంపీ ల్యాడ్స్ నుండి ఐదు లక్షల నిధులు కేటాయించినందుకు దేవాలయ కమిటీ బాధ్యులు ఎంపీ బండి సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇక్కడి దేవాలయ అభివృద్ధి కోసం ఎంపీ బండి సంజయ్ నిధులు కేటాయించడం సంతోషకరంగా ఉందని దేవాలయ కమిటీ , స్థానిక డివిజన్ ప్రజలు తెలిపారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లో పలువురి చేరిక

సూర్య, వీణవంక



వీణవంక మండలంలోని లస్మక్కపల్లి మాజీ సర్పంచ్ దాసారపు సుజాత లక్ష్మణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై సోమవారం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రాగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. కూర రాజిరెడ్డి, మేకల కోమల్ రెడ్డి, లింగాల నారాయణ రెడ్డి, రెడ్డి రాజుల కోమల్, మర్రి సమ్మయ్య, గెల్లు శ్రీనివాస్ లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మద్దుల ప్రశాంత్, మర్రి రాజు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన డిగ్రీ కళాశాల ఐదు జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి తెలుగు, కామర్స్, ఎకనామిక్స్, హిస్టరీ, గణితం ఐదు సబ్జెక్టులు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఇందిరా దేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల నుండి తెలుగు, కామర్స్, ఎకనామిక్స్, హిస్టరీ, గణితం సబ్జెక్టులు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా జిజ్ఞాస పర్యవేక్షక ఉపన్యాసకులు ఎస్.మధు (తెలుగు), డా.జి. శ్రీనివాస్ (కామర్స్), ఎస్. శ్యామల దేవి (ఎకనామిక్స్), ఎస్. సమ్మయ్య (హిస్టరీ), డి. స్వరూపరాణి (గణితం) జిజ్ఞాస పరిశోధక విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి. లక్ష్మీనరసింహమూర్తి, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా.పి. దినకర్, స్టాఫ్ సెక్రటరీ కె. రమేష్, అధ్యాపకులు ఉదయ శ్రీ, గొడిశాల పరమేష్, హరి ప్రసాద్, రాజ్ కుమార్, నాగ పరమేశ్వరా చారి, స్వప్న, అధ్యాపకేతర సిబ్బంది రాజ్ కుమార్, రమేష్, శ్రీలత, స్పందన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పారావుపేట గ్రామ మహిళలతో ముచ్చటించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- సాధారణ వ్యక్తిలాగా మాట్లాడినా ఎమ్మెల్యే - ఆనందం వ్యక్తం చేసిన గ్రామ మహిళలు**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేట గ్రామంలో సోమవారం రోజు గ్రామ మహిళల వద్దకు వెల్లి స్వయంగా మాట్లాడి గ్రామ అభివృద్ధి గురించి పలు సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది.మేయిన్ రోడ్డుకు మరమ్మత్తులు చేయటానికి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవటానికి రోడ్డును పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి తొందరగా మరమ్మత్తులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడి అదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగ గ్రామంలోని మహిళలు దూరం నుండి ఎమ్మెల్యే ను చూస్తూన్నా విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే మహిళల వద్ద కు స్వయంగా వెల్లి వారితో కాసేపు



మాట్లాడారు. ఈ సందర్భంగ గ్రామ మహిళలు ఎమ్మెల్యే తొ మాట్లాడుతూ మీరు ఎమ్మెల్యే మా దగ్గరికి వచ్చి మాట్లాడుతారు అని అనుకోలేదు మీరే మా వద్దకు వచ్చి మాకేం కావాలి అని అడగడం ఓపికతో మా సమస్యలను మీరు స్వయంగా విని తెలుసుకోవడం మొదటి సారిగా చూస్తున్నాం అని మహిళలు ఎమ్మెల్యే తో అన్నారు. గ్రామానికీ అభివృద్దికి సంబందించినవి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. అంతే కాకుండా రోడ్డుపై వెళ్తున్న మండలం లోని పలు గ్రామాల మహిళలు ఎమ్మెల్యే దగ్గరికి వచ్చీ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించిన సందర్భాలను గమనించిన స్థానిక ప్రజలు ఎమ్మెల్యే అంటే ఇంత ఓపిక తో ఉంటారా ప్రజల సమస్యల గురించి తెలుసు కోవడం ఇలా ఇంతకు ముందు ఎప్పుడు జరగలేదు అని కేవలం ప్రస్థుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాత్రమే ఈ విధంగా చేస్తున్నారు. అని స్తానిక ప్రజలు కాసేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగా రావు, నాయకులు, జీవన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, భూషణ్ రెడ్డి, చంద్రారెడ్డి, మల్లేశం, ఐలయ్య, రాఘవరెడ్డి, గ్రామ మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**సూర్య మేడిపల్లి**



మండలంలోని వల్లంపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి సోమవారం రోజు 10వతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను,పెన్ను లను బహూకరించి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపాడు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ చదువు ఒక గొప్ప విలువైన ఆయుధం, కులమతాల తారతమ్యం లేని దేవాలయం విద్యాలయం అని అన్నాడు.బడి మీ బంగారు భవిషత్ కు మొదటి మెట్టు 10వతరగతి పరీక్షలు,అట్టి పరీక్షలు భక్తి శ్రద్ధలతో చదివి మొదటి శ్రేణిలో మార్కులు సంపాదించాలని కోరాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ ఒడ్డే రాంరెడ్డి,మండల బీ సీ సెల్ జెనరల్ సెక్రెటరీ దను శెట్టి రాజన్న,దర్శనాలు లక్ష్మి నర్సయ్య,గౌరీ దశరతం,పిల్లి బక్కన్న లు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఎన్ హెచ్ఎం ఉద్యోగులు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని మోతె వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఎన్ హెచ్ఎం ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గత నాలుగు నెలలుగా ,జీతాలు అందాక కుటుంబాన్ని పోషించు కునేందుకు అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు, ఏరియర్స్ చెల్లించి ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మధు, సురేష్, మహేష్, దివ్య, భారతి, రాధికా, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మోడీ సభలో చైన్ స్నాచర్ హల్చల్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయం గ్రౌండ్ లో సోమవారం నిర్వహించిన మోడీ విజయ సంకల్ప సభ లో ఓ చైన్ స్నాచర్ హల్ చల్ సృష్టించాడు. రాహుల్ అనే చైన్ స్నాచర్ సభా ప్రాంగణం వెనుకవైపు మాటు వేసి మహిళల మేడలో చైన్ లాగి పారిపోతుండగా పోలీసులు వెంబడించారు. పోలీసులనుండి తప్పించుకొవడం కోసం ముళ్ళపొదలో దూకి బండ తో తలపై కొట్టుకున్నాడు. గాయపడ్డ దొంగను పోలీసులు అదుపులోకి తీసుకుని హాస్పిటల్ కు తరలించారు.



## చిన్నారి సాన్వి శ్రీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

ఇటీవల అనారోగ్య తో మృత్యువాతపడిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన చెల్పూరి వేణు - దీప దంపతుల 4 సంవత్సరాల చిన్నారి



సాన్వి శ్రీ కుటుంబాన్ని సోమవారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి హాస్పిటల్ ఖర్చులను ప్రభుత్వం నుండి ఇప్పిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరీ నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, రాఘవ రెడ్డి, ముత్యం శంకర్, సురేందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో గల తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండ పం అప్పటి దేవాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హాయంలో నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపకానికినిధులు మంజూరు చేసిన జువ్వాడి నరసింహారావు ,కృష్ణారావు ల కు కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపినారు. టిటిడి కళ్యాణ మండపం బీద , మధ్యతరగతి కుటుంబాలకు కల్యాణానికి ఎంతో ఉపయోగపడుతుందని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎడ్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డు ఇన్చార్జ్, పోగుల భూమయ్య వీఆర్ రమేష్ ,బోయిని నాగరాజ్, చొప్పరి రాజేశం, పైసల్, మారంపల్లి గంగాధర్, మారంపల్లి సురేష్, బెజ్జారపు నాగరాజ్, ఎడ్ల శ్రీనివాస్ ,పి.సాయికృష్ణ ,శంకర్ రవికుమార్, కాశీరాం, పి.రమేష్ గని, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలోఉచిత వైద్య శిబిరం

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోని అయ్యప్ప గుట్టగుట్ట ప్రాంతంలో గల పట్టణ ఆరోగ్య ఉప కేంద్రంలో సంపూర్ణ సురక్ష కేంద్రం(ఐసిటిసి) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ హెచ్ఐవి వ్యాధి తోపాటు సెక్సువల్ ట్రాన్స్మిషన్ డిసీజెస్సలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా 52 మందికి పరీక్షలు నిర్వహించారు.గర్భిణీలకు, టీబీ వ్యాధిగ్రస్తులకు హెచ్ఐవి, సుఖ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.. భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికి హెచ్ఐవి వ్యాధి పై అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్. అనిల్ కుమార్,ఐసిటిసి కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్.ఎస్.కే మేనేజర్ సంతోష్,ల్యాబ్ టెక్నీషియన్లు సాజిద్ అలీ,శ్రావణి, ఎస్ఎస్ కే ఔట్రీచ్ వర్కర్, యూపీఎస్సీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, గర్భిణీలు, టీవీ వ్యాధిగ్రస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప సభకు బయలుదేరిన బిజెపి శ్రేణులు

**సూర్య- కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి సంకల్ప సభకు కోరుట్ల నియోజక వర్గబిజెపి నాయకులు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వందలాది బిజెపి నాయకులు బైక్ ర్యాలీ పట్టణంలో నిర్వహించి అనంతరం జగిత్యాల సభకు తరలి వెళ్లారు. ఈ బైక్ ర్యాలీలో బిజెపి పట్టణనాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్లను సన్మానించిన మంథని ఎంపీపీ

**సూర్య మంథని**

మంథని మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన పెంద్రు రమా సురేష్ రెడ్డి ని, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య ను మంథని ఎంపీపీ కొండ శంకర్ సోమవారం



శాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి వర్గానికి, బీసీ వర్గానికి తగిన న్యాయం జరిగిందని ధర్మం నెగ్గిందనడానికి ఇదే నిదర్శనం అన్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు, కౌన్సిలర్లకు, స్థానిక నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 85 ఏళ్ల వృద్ధులకు హెూమ్ ఓటింగ్ సౌకర్యం

**సూర్య జగిత్యాల టౌన్**

85 ఏళ్లు నిండిన వయోవృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో ఆయన మాట్లాడారు.గత శాసనసభ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష జిల్లాలో హెూమ్ ఓటింగ్ సౌకర్యం పకడ్బందీగా కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు .హెూమ్ ఓటింగ్ కోసం ఎప్రిల్ 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని ,మరో మూడు రోజుల్లో హెూం ఓటింగ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారని ,85 ఏళ్ళు నిండిన వయో వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని తమ అసోసియేషన్ తరపున కోరారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం19 మార్చి 2024



## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం 18 నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఈనెల 30 వరకు కొనసాగనున్నాయి. కాల్వ శ్రీరాంపుర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి విద్యార్థులు 8:30 గంటలకే చేరుకోగా ఉపాధ్యాయులు విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. 9:30 గంటలకు ప్రారంభమై పరీక్ష 12: 30 గంటల వరకు పరీక్ష కొనసాగనున్నాయి.







మండలంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేయగా కాల్వ శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, కూనారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ లో పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాల దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం తెలిపారు. 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు, అలాగే 6, 7, 8 తరగతులలో మిగిలిన సీట్లకు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి, పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను (పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ 9603313883, రామగుండం బాలుర స్కూల్ 7331170845, రామగుండం బాలుర కాలేజీ 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ - 7995057944, మంథని గర్ల్స్ కాలేజీ - 8096286629 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తెలిపారు.

## శుభకార్యానికి వెళ్లి కానరాని లోకానికి

### - రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి, తనయుడికి గాయాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కుమారునితో కలిసి తమ బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైతు మృతి చెందగా,తనయుడు గాయపడిన సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్టపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ శివారు సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మొట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి లక్ష్మయ్య అనే రైతు దుర్మరణం చెందారు. గ్రామస్తుల కథనం పకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. దొమ్మటి లక్ష్మయ్య తన కుమారుడు తిరుపతి తో కలిసి సుల్తానాబాద్ మండలం పెరికపల్లి గ్రామంలో తమ బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. కార్యక్రమం ముగించుకొని ద్విచక్ర వాహనంపై తన కొడుకు తిరుపతి తో కలిసి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంబంధించింది. బైక్ పై వెనుక కూర్చొని ఉన్న లక్ష్మయ్య గతంలో కాళ్లు విరిగినందున చేతి కర్ర పట్టుకుని ఉన్నాడు. ఓదెల వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనం కర్రను తాకడంతో లక్ష్మయ్య బైక్ పై నుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. బైక్ కొంత దూరం వెళ్లి కింద పడిపోవడంతో నడుపుతున్న తిరుపతికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. ఓదెలకు చెందిన కొంతమంది టాటా ఏసీ వాహనంలో టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో జరిగిన శుభకార్యానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరగడం విశేషం. టాటా ఏసీ డ్రైవర్ వెంటనే అందులో ఉన్న ప్రయాణికులు దింపి క్షతగాత్రుడు లక్ష్మయ్యను వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బలమైన గాయాలు కావడంతో లక్ష్మయ్య మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్టు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు.

## బ్యాంకింగ్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో 2 నెలల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు పెద్దపల్లి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి సోమవారం తెలిపారు. ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్ మెంట్ ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్, 26సంవత్సరాల కంటేతక్కువ వయస్సు ఉన్న అర్హులైన అభ్యర్థులు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్‌లో మార్చి 25 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, కేవలం బీసీ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను మార్చి 31న ఉమ్మడి జిల్లా కరీంనగర్ లో నిర్వహిస్తారనీ, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షికాదాయం 5 లక్షల లోపు ఉండాలనీ, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మంది అభ్యర్థులను ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందనీ, మరింత సమాచారం కొరకు 040-29303130 నందు సంప్రదించాలని తెలిపారు.

## మంథని మున్సిపల్ చైర్పర్సన్ గా పెంద్రు రమా సురేష్ రెడ్డి

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ చైర్పర్సన్ గా పెంద్రు రమా సురేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా 13వ వార్డు కౌన్సిలర్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ గా 10 వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి బానయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌన్సిలర్లు 9 మంది ఈ ఎన్నికల్లో పాల్గొనగా, ఎన్నికల అధికారులుగా మంథని ఆర్డీవో హనుమ నాయక్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామిలు వ్యవహరించారు. అనంతరం ఆర్డీవో హనుమా నాయక్, కమిషనర్ మల్లికార్జున స్వామి ల నేతృత్వంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ గా పెంద్రు రమా సురేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు గుండా విజయలక్ష్మి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర, కొట్టే పద్మ, చొప్పకట్ల హనుమంతరావు, వడ్లకొండ రవి, వేముల లక్ష్మి హాజరయ్యారు.

## ప్రశాంతంగా తెలుగు పరీక్ష పూర్తి

### - పది పరీక్షలకు ఉత్సాహంగా పూర్తిస్థాయిలో హాజరైన విద్యార్థులు




**సూర్య ముత్తారం**

ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామంలోని మోడల్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రంలో ప్రశాంతంగా తెలుగు పరీక్ష పూర్తయినది. పది పరీక్షలకు ఉత్సాహంగా పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరయ్యారు. మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు, కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ పాఠశాల, శ్రీ సరస్వతీ విద్యాలయం నుండి 227 మంది విద్యార్థులకు గాను 227 మంది విద్యార్థులు హాజరు అయినట్టుగా పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్‌డెంట్, డెవలప్మెంట్ ఆఫీసర్ తెలిపారు.

## పాఠశాలలో చలివేంద్రం ఏర్పాటు



**సూర్య ముత్తారం**

ముత్తారం మండలం పారుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఇనుముల ప్రదీప్ దృష్టికి తీసుకురాగా వెంటనే తన సొంత ఖర్చులతో అంగన్వాడి కేంద్రలో, ప్రభుత్వ పాఠశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన ఇనుముల ప్రదీప్ కు ఉపాధ్యాయులు, విద్యార్దులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుముల సాగర్, సంగే సంజీవ్, తగరపు వేణుప్రసాద్, గోసిక నవీన్, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, డిగ్రీ కోర్సులలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నిర్వహించే ఆర్.జే.సి.- సెట్, బి.సి., ఎస్సీ, గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆర్.డి.సి.- సెట్ కు ఏప్రిల్ 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ బీసీ గురుకుల విద్యా సంస్థల ఉమ్మడి కరీం నగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతం కుమార్ రెడ్డి సోమవారం తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాల కొరకు నిర్వహించే ఆర్.జే.సి సెట్-2024 కొరకు అర్హులైన 10 వ తరగతి ( ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న) విద్యార్థుల నుండి , అదే విధంగా డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించే ఉమ్మడి ఆర్.డి.సి సెట్ కొరకు అర్హులైన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన (2023-24 రెగ్యులర్ ) విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 బాలుర గురుకుల జూనియర్ కళాశాలలు, 13 బాలికల జూనియర్ కళాశాలలు ఉన్నాయని, వీటిలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎంఇసి, హెచ్ఇసి లతో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా ఉన్నాయని తెలిపారు. డీగ్రి కోర్సులు , ఇతర వివరాలకు, దరఖాస్తు చేయడానికి www.mjptbcwreis.telangana.gov.in వెబ్ సైట్‌ను సందర్శించాలని, ఆసక్తి అర్హత గల విద్యార్థులు రెండు వందల రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి ఏప్రిల్ 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న నిర్వహించ బడుతుందని ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతం కుమార్ రెడ్డి తెలిపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**- 24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూమ్ - 1950, 18004254731 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వండి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ప్రారంభం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా డబ్బు, మద్యం తరలించినా, పంపిణీ చేసినా, కోడ్ ఉల్లంఘన జరిగినా ప్రజలు నిర్భయంగా కంట్రోల్ రూమ్ కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన జిల్లా కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగితే 1950, 18004254731 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వవచ్చని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశంపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన



100 నిమిషాల్లో అధికారులు చేరుకొని విచారణ జరుపుతారని తెలిపారు. ఓటర్ కార్డు రాకున్నా, ఓటు హక్కు ఉన్నదా లేదా తెలుసుకోవడంతోపాటు పలు అనుమానాలను నివృత్తి కోసం ఆయా నంబర్లకు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. దీంతోపాటు సి విజిల్ యాప్ ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని అందులో ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. ఎక్కడైనా డబ్బులు, మద్యం పంచిన, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఆందోళనలు నిర్వహించిన సి విజిల్ యాప్ లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. దీంతోపాటు ప్రచారము సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకునేందుకు, బ్యానర్లు, పోస్టర్లు, మైక్ లు, సౌండ్ బాక్స్ ల ఏర్పాటు కోసం సువిధ కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు లేని వారు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 15 వరకు అనుమతి ఉన్నదని చెప్పారు. 18 ఏళ్లు దాటిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను జిల్లాలో పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా బాధ్యతగా పనిచేయాలని, దీంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, సిపిఓ కొమురయ్య, ఆర్డీవో కే మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, నాగార్జునతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు హుజురాబాద్ మండలంలో ప్రశాంతంగా జరిగాయి. హుజురాబాద్ మండలంలో 837 మంది రెగ్యులర్ విద్యార్థులు, 33 మంది ప్రైవేటు విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తుండగా వీరి కోసం ఐదు పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సోమవారం మొదటి రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 120 మంది , ప్రైవేటు విద్యార్థులు 8 మంది గాను ఐదుగురు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 170 మంది గాను 168 మంది, చెల్పూర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 190 మంది, న్యూ శాతవాహన హైస్కూల్ లో 153 మంది గాను 152 మంది, మాంటిస్సోరి హైస్కూల్ లో 144 మంది గాను 144 మంది పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాధికారి కె.వి నరసింహా రెడ్డి తెలిపారు. పరీక్ష మొదటి రోజు కావడంతో విద్యార్థులు ఎలాంటి అసౌకర్యం చెందకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లను ఆయా పరీక్ష కేంద్రాల సిఎస్ లు, డివో లు చేశారు. హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పరీక్షకు పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపట్టారు.

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఈవో....**

హుజురాబాద్ పట్టణం చెల్పూర్ పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో తెలుగు పరీక్ష జరుగుతుండగా జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు నాలుగు పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరిగే తీరును వారికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

## చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన ఏసిపి, ఆర్డీవో

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు-పాతర్ల పల్లి గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి లు సందర్శించి చెక్ పోస్ట్ భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాణి, ఎస్సై రాజకుమార్, ఎస్సై రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. వీణవంక మండలం ఘన్ముకుల, చల్లూరు, వీణవంకలో మూడు పరీక్ష కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారు. పదవ తరగతి పరీక్షకు మొదటి రోజు 315 మంది విద్యార్థులకు గాను మొత్తం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.విద్యార్థులు చట్టాల పై అవగాహన ఏర్పరుచుకోవాలని, వినియోగదారుల రక్షణ చట్టం, సైబర్ నేరాల కు గురైనప్పుడు 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, గృహ హింస నిరోధక చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, మహిళలకు సంబంధించిన ఇతర చట్టాల గురించి అవగాహన కల్పించారు.భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల గురించి, చక్కగా చదువుకొని క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని కోరారు.ఈ కళాశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ కే.సరితా, శిక్షణా అధికారులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జాజిరి ఆట సందడి

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ ప్రాంతంలోని గ్రామాల్లో హోలీ పండుగ ముందు ప్రజలు ఆడుకునే జాజిరి ఆట మొదలు కావడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఈనెల 15 నుండి 25 వరకు గ్రామాల్లో జాజిరి, కామడ ఆటలు ఆడడం సాధారణం. బాలురు, పురుషులు ఆడే ఆటలు జాజిరి అని, బాలికలు, మహిళలు ఆడే ఆటను కామడ అని అనడం ఆనవాయితీ. రెండు కర్రలను చేతిలో తీసుకొని లయబద్ధంగా కొడుతూ పాటలు పాడుతూ ఇల్లిల్లు తిరుగుతూ డబ్బులను, ఇతర వస్తువులను తీసుకుంటారు. ఈ సందర్భంగా పిల్లలు. వీరన్న బల్లికోడే..... వీరగంధం పూసుకుని.... జామ చెట్ల పండబోతే.... చిన్ని పాపకు తేలు కుట్టే... అంటూ, రింగు రింగు బిల్లా రూపాయి దండ... దండ కాదురా దామెర మొగ్గ... వివిధ రకాల పాటలు పాడుతూ ఆడుకుంటారు. బాలికలు మహిళలు... చేతులతో లయబద్ధంగా చప్పట్లు కొడుతూ... సన్నజాజి చెట్టు కింద మదనో నా వయ్యారి.... ఈవారయ్య పోయాటోళు మదనో వయ్యారి..., అంటూ పాటలు పాడుతూ గ్రామంలో తిరుగుతూ ఉంటారు. రేపు హోలీ పండుగ అనగా ఆ గ్రామంలోని దేవాలయ ప్రాంతంలో జాజిరి ఆడిన కర్రలను ఇతర కట్టెలను వేసి కామ దహనం నిర్వహిస్తారు. ఆ మరుసటి రోజే హోలీ పండుగను సంబరంగా జరుపుకుంటారు. కాగా ఆధునికత పెరిగిపోయిన ఈ రోజుల్లో చాలామందికి జాజిరి ఆటకాని, కామడ ఆటకాని తెలియడం లేదు. గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరిపై ఉంది.

## జోరుగా.. హుషారుగా...

**- అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ,**

**సూర్య,కరీంనగర్ రూరల్,1**





అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పి.జి. కళాశాలలో సోమవారం "బిదాయి-నాట్ జుదాయి 2024" పేరుతో విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ హుషారుగా జరుపుకున్నారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా శాతవాహన యూనివర్సిటీ వైస్చన్సలర్ సంకశాల మల్లేష్,కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా సంకశాల మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణా పరిధిలో హైద్రాబాద్ లోని డిగ్రీ కళాశాలలకు ధీటుగా కరీంనగర్లోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఉన్నతస్థాయి విద్యాభోదన పద్ధతులను పాటిస్తూ వాటికి ధీటుగా రాణిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఉద్యోగం రాగానే వారి జీవిత ఆశయాలను ప్రక్కకు పెట్టొద్దని సాధించేంతవరకు శ్రమించాలని ఉద్భోదించారు.కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కేవలం సెలబసును సకాలంలో పూర్తి చేయడమే కాకుండా అంచెలంచెలుగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు మార్కులను పంపిస్తున్నామన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, పోటీ పరీక్షలకు కావల్సిన శిక్షణను విశేషజ్ఞులతో ఇప్పిస్తున్నామన్నారు. కళాశాలలోని ప్రతిభగల విద్యార్థులకు గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం ఎన్నో అంతర్జాతీయ సంస్థలలో ప్రాంగణ నియామకాలను కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. బి. విజయలక్ష్మి, చంద్రశేఖర్రెడ్డి,ఎన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**

**- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**



**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ పార్టీతో పాటు నా మీద ఉన్న విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలం రెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి 60 మంది వివిధ కుల సంఘాల నాయకులకు పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, సుకాసి యాదగిరి ఆధ్వర్యంలో మాడ ప్రేమ్ సాగర్ రెడ్డి, మాడ సమ్మిరెడ్డి, సంపత్, మాడ తిరుపతి రెడ్డి, ఇట్టవేన సంపత్, రాజు, పైడిమల్ల సమ్మయ్య, గట్టు ఎల్లయ్య, కురుమిల శ్రీనివాస్, ఉయ్యాల మహేష్, అంజన్న, తిరుపతి రెడ్డి, కుమార్ గౌడ్, ఇట్టవేని సంపత్, ఇట్టనేని కుమార్, రాజయ్య, సత్తయ్య, శ్రీనివాస్, రమేష్, చిరంజీవి, లక్ష్మణ్, రాజు, రాజయ్య, రాజు, ఒడ్డెపల్లి రాజయ్య, శంకరయ్య, నర్సయ్య, శంకరయ్య, కుమార్, వినేష్, ఓదెలు, అంబాల సమ్మయ్య, నర్సయ్య, ఓదెలు, బుచ్చయ్య, రాజేశం లు చేరడానికి రాగా సోమవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న విశ్వాసంతో, నా మీద ఉన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, సీనియర్, జూనియర్ అని తేడా లేకుండా అందరం సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యకర్తలందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నియోజకవర్గం నుండి లక్ష మెజారిటీ తీసుకొని రావాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి, జీడి దేవేందర్, నల్ల కొండాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, మాదాసు సునీల్, ఎలబాక సదయ్య, పోరెడ్డి తిరుపతి రెడ్డి, గట్టయ్య, కొమురయ్య, అడిగోప్పుల సంపత్, వెంకన్న, అనిల్ రెడ్డి, మధుకర్ రెడ్డి, హరీష్ రెడ్డి లు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య వేములవాడ**

జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ పి.గౌతమిలతో కలిసి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలిం చామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేస్తున్నామని, పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని



కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో విద్యార్థులు చేరుకునేందుకు అవసరమైన రవాణా సౌకర్యాలు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో 35 పరీక్షా కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి తెలుగు పరీక్షలో 6475 విద్యార్థులకు గాను 6469 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 6472 కు గాను 6467 మంది, ప్రైవేట్ విద్యార్థులు 3 కు గాను 2 మంది విద్యార్థులు హాజరైనారని పేర్కొన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు , డి.ఈ.ఓ. పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా విద్యా శాఖా అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అర్బన్ తహసీల్దార్ మహేష్ కుమార్ , సంబంధిత అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలి

## - చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

**సూర్య కోనరావుపేట**



ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల కోడ్ నియమాలు, ఓటు హక్కును ఏలాంటి ప్రలోబాలకి లోను కాకుండా వినియోగించు కోవడం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండల ప్రజలందరూ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని, గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఎవరైనా గొడవలు సృష్టించిన, సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# బార్ అసోసియేషన్ ఎలక్షన్ మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ బార్ అసోసియేషన్ సంఘ నూతన కార్యవర్గానికి మొదటి రోజు నామినేషన్లు ప్రక్రియ మొదలైంది..మొదటిరోజు నామినేషన్లు వేసిన వారిలో ప్రెసిడెంట్ గా గుడిసె సదానందం, జనరల్ సెక్రటరీ గా అవధూత రజనీకాంత్, కోశాధికారిగా బొడ్డు ప్రశాంత్ కుమార్, జూనియర్ ఈసీ మెంబర్ గా భీమ మహేష్ బాబు, వంశీకృష్ణ లు నామినేషన్ వేసినట్లు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి కే.విద్యాసాగర్ రావు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి..

**సూర్య బోయినపల్లి.**





బోయినపల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. బోయినపల్లి మండలం లో మొత్తం 303 మంది విద్యార్థులు పరీక్షలు రా రాస్తుండగ మండలం లో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యధికారి శ్రీనివాస్ దీక్షితులు తెలిపారు. బోయిన్పల్లి ప్రభుత్వ పాఠశాలలో 218 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో 85 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు మండలంలోని 11 పాఠశాల విద్యార్థులు పరీక్ష రాస్తుండగా ప్రభుత్వ పాటశాల లతో పాటు ఒకటి ప్రైవేట్ పాఠశాల ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, గురుకుల పాఠశాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు విద్యాధికారి తెలిపారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రంలో మంచినీటి వసతి, క్లాస్ రూములల్లో,విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు ,ఏర్పాట్లు చేశామని ఎంఈఓ శ్రీనివాస్ దీక్షితులు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.పరీక్ష కేంద్రాల్లో సిబ్బంది మొబైల్స్ తీసుకురాకుండా పకడ్బందీ గా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు

# వైస్ ఎంపీపీ ఎన్నిక

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం వైస్ ఎంపీపీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వేములవాడ అర్బన్ వైఎస్ ఎంపిపి ఆర్సీ రావు (బిఆర్ఎస్) రాజీనామాతో ఖాళీ అయిన వైస్ ఎంపీపీ పదవిని మెజారిటీ సభ్యుల ఆమోదంతో కాంగ్రెస్ కు చెందిన చేర్లవంచ ఎంపీటీసీ సభ్యుడు దేవరాజ్ వైస్ ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అర్బన్ మండల పరిషత్ ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

# కాంగ్రెస్ లో చేరిన సెస్ డైరెక్టర్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా సోమవారం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరికి ప్రభుత్వం విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీలు, అమలు చేస్తుందని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

## - గణేష్ యూత్ సభ్యులు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ లో గత కొన్ని రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి చెందిన మంచాల రమేష్ చనిపోయారు. వారి కుటుంబానికి గణేష్ యూత్ సభ్యులు సోమవారం రైస్ బాగ్స్, నిత్యవసర సరుకులు అందజేశారు. నిరుపేద కుటుంబ నికి మానవత దృక్పథంతో సాయం అందించాలని ఈ సందర్భంగా సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు దయ్యాల మల్లేశం, తిరుపతి, కొమురయ్య, చంద్రశేఖర్, మహేష్, రాజశేఖర్, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్నసేవలో ఐజీ రంగనాథ్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం ఐజి రంగనాథ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆశీర్వచనం మండపంలో అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, డి.ఎస్.పి నాగేంద్ర చారి, టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ శ్రీనివాస్ ఉన్నారు.

# గురువుకి పాదాభివందనం చేసి పరీక్ష హాల్ కి వెళ్లిన విద్యార్థులు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి సోషల్ వెల్ఫేర్ పాటశాల కి చెందిన విద్యార్థులు బోయినపల్లి పాటశాల లో పదవ తరగతి పరీక్షలు రాయ డానికి కేంద్రానికి రాగా పదవ తరగతి పాఠాలు చెప్పిన తెలుగు పండితుడు నర్సయ్య అక్కడికి రాగా ఆ పంతులు దగ్గర చదువుకున్న విద్యార్థులు సాయితేజ, సాత్విక్‌లు ఆ మాస్టారు పాదాలు తాకి పాదాభివం దనం చేసి పరీక్ష హాల్ లోకి వెళ్ళారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**సూర్య వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయతి పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మంది ఇట్టవేనా సంపత్ ఆధ్వర్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో కర్ర భగవాన్ రెడ్డి, ఇట్టవేణి రాజ్ కుమార్, గుంటి రాజయ్య, ఇట్టవేన కుమార్, చిగురు శ్రీనివాస్, పాశం గోపాల్ రెడ్డి, భానుక రమేష్, ఉగ్గి చిరంజీవి, ఇట్టవేన లక్ష్మణ్, గుంటి సత్తయ్య, సతీష్, అనిల్, ఇట్టవేన రాజయ్య, రాజు, రవి, పరశురాములు చేరారు.

### ఈ గతుకుల వంతెన రోడ్లు అతికేదెప్పుడు..

# ప్రజలకు తిప్పలు తప్పేదెప్పుడు..!

**- ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే ఆదేశించిన పట్టించుకోని కాంట్రాక్టర్లు - కన్నెత్తి చూడని అధికారులు**

**- తరచూ ప్రమాదాలతో ఆసుపత్రుల పాలవుతున్న ప్రజలు**

**సూర్య, రాయికల్**

**గ్రామీణ,పట్టణ ప్రజలకు అనుసంధానంగా, ప్రకృతి వైపరీత్యాలతో వరదలు తాకిడి నుండి రాక పోకలు సజావుగా సాగేందుకు, ఎన్నో ఏళ్ల నుండి నిరీక్షించిన గ్రామీణ,పట్టణ ప్రజలకు రాయికల్ పట్టణానికి ఇరువైపులా కోట్ల రూపా యలు వెచ్చించి వంతెనల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ పనులు దక్కించు కున్న గుత్తేదారులు అసంపూర్తి పనులు చేపట్టడ ంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించని చందంగా గత ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్సీ సైతం పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా ఆదేశిం చినప్పటికీ గుత్తేదారులు నిర్లక్ష్యం వహిస్తూ, సంబ ంధిత అధికారులు కన్నెత్తి చూడక పోవడ ంతో వంతెన రోడ్లు ప్రజలకు ప్రాణ సంకటంగా మారాయి.**

రాయికల్ పట్టణానికి ఇరువైపులా రాయికల్ నుండి రామాజీపేట,మైతాపూర్ నుండి రాయికల్ మధ్య రహదారి వంతెన లకు గత ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు కేటాయిం చడంతో, పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు హడావుడిగా పనులు ప్రారంభం చేసి,గత వర్షాకాలంలో సైతం అసంపూర్తి పనులు చేపట్టి ప్రజలకు అవస్థలు కల్పించారు. అప్పటినుండి ఇప్పటివరకు అసంపూర్తి పనులతో వంతెన రోడ్లు అలాగే నిలిచిపోయి,గతుకుల గుంతలుగా మారి ప్రజలకు ప్రాణ సంకటంగా మారి ఆస్పత్రుల పాలు చేస్తున్నాయి.

**గతుకుల రోడ్లతో గర్భిణీలు, వాహన చోదకులు అవస్థలు.**

నిత్యం రద్దీగా రాయికల్ మండలం లోని అత్యధిక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే ఈ వంతెన రోడ్లు గతుకులుగా మారి,గుంతలు తయారవ్వటం,దానిపై ద్వి చక్ర వాహనాల మీద వెళ్ళడంతో గర్భిణీ స్త్రీలు,వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అంతేకాకుండా ఈ రోడ్లపై ఆటో లో,బస్సు ల్లో ప్రయాణించడం కూడా నరకం కనిపిస్తున్నదని మహిళలు,ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అట్టి రోడ్లపై ప్రయాణం చేయడం వల్ల తరచూ వాహనాల మీద నుండి జారి పడటం,గాయాల పాలై, అలాగే ప్రజలకు నడుము నొప్పి వంటి రోగాలు రావడంతో ప్రజలు ఆస్పత్రుల పాలై వేలు ఖర్చు చేసుకుంటున్నామని ప్రజలు వాపో తున్నారు.

**నాణ్యత లోపం.. అసంపూర్తి పనులు..!**

ప్రభుత్వాలు ప్రజల సౌకర్యార్థం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఉంటే కాంట్రాక్టర్ల కక్కుర్తి అధికారుల నిర్లక్ష్య ధోరణి ప్రజలకు శాపంగా మారిందనడానికి ఈ వంతెన రోడ్లు సాక్షాత్కారమిస్తున్నాయని అఖిలపక్ష నాయకులు



ఆరోపిస్తున్నారు.నెలలు గడుస్తున్న,వంతెన రోడ్ల మరమ్మత్తులు చేపట్టకపోవడం శోచనీయమని, పాలకులే ఆదేశించిన గుత్తేదారులు పట్టించుకోకపోవడం,అధికారులు అలసత్వం వహించడం శోచనీయం.రెండు వంతెనల పై సరైన నిర్మాణం చేపట్టకపోవడంతో వాటిపైన స్టీల్ సలాకలు తేలడం,అలాగే గతకులుగా మారడంతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. అంతేకాకుండా వంతెనకు ఇరువైపులా గుంతలు పడి ప్రమాదాలకు నిలయాలుగా మారిన గుత్తేదారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే స్పందించి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని,పట్టించుకోని అధికారులకు సైతం శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, చారి తగతిన ఈ గతుకుల రోడ్లను అతుకులు లేకుండా చేసి ప్రజలకు రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## ఎన్నికల నిబంధనలు పాటించాలి

**- ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎలక్షన్ కమిషన్ పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా అందరు సహకరించాలని పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం నడుచుకోవాలని, నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణకు 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలని సూచించారు. సువిధ కింద ఆన్లైన్ లో అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అందిస్తామని, వారు ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఓటర్లను ప్రలోభ పెట్టే ఘటనలు దృష్టికి వస్తే సి విజిల్ యాప్ లో అప్పటికప్పుడే ఫోటోలు, వీడియోలు డౌన్లోడ్ చేసి పెట్టవచ్చని సూచించారు. వెంటనే అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎన్నికల నిబంధనలు.. అనుమతులు.. అభ్యర్థుల ఖర్చుల వివరాలు.. రాజకీయ పార్టీల నేతలకు అధికారులు అవగాహన కల్పించారు. పలు అంశాలను వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ కే మహేశ్వర్, టౌన్ ఏసిపి నరేందర్, రాజకీయ పార్టీల నేతలు మడుపు మోహన్, నాంపల్లి శ్రీనివాస్, అనిల్ కుమార్, కళ్యాడపు ఆగయ్య, మిల్కూరి వాసుదేవ రెడ్డి, శివ, అధికారులు పాల్గొన్నారు.



## వెలగని లైట్లు... లేని పర్యవేక్షణ...

**కరీంనగర్ - హైదరాబాద్ జాతీయరహదారిపై ఎల్ఎండి కాలనీ వద్ద ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ లో గత కొన్ని రోజులుగా లైట్లు వెలగడం లేదు.వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. నగర పాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వీటిని పర్యవేక్షించే వారే లేరు.మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఇలా జరగడం విశేషం..**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

# ఉమ్మడి జిల్లా వాలీబాల్ విజేత కొత్తపేట

**సూర్య బోయినపల్లి**

ల్యాద యాదగిరి, పెద్ది మల్లవ్వ - మల్లయ్యల స్మారకర్థం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా వాలీబాల్ టోర్నమెంట్లో కొత్తపెట గ్రామ జట్టు మొదటి బహుమతి, సిటీ హాస్పిటల్ జట్టు రెండవ బహుమతి గెలుచుకున్నారని నిర్వాహకులు డా ల్యాద శ్రీనివాస్, పెద్ది ఓదెలు ఒక ప్రకటనలో తెలిపారు.





**క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయి**

ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి విచ్చేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉమ్మడి జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, క్రీడలు శారిరక దృఢత్వంను పెంపొదించడంతో పాటు యువతను దురలువాట్లకు దూరంగా ఉంచుతాయి అని తెలిపారు.

**మానసిక ఉల్లాసం, క్రమశిక్షణకు కారణం క్రీడలు**

ఈ కార్యక్రమం ముగింపు వేడుకలో పాల్గొన్న శ్రీ చైతన్య కళాశాలల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొదించడంతో పాటు క్రమశిక్షణను అలవరుస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త పెట వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ గిన్నె లక్ష్మణ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అసోసియేషన్ సెక్రటరీ రాందాస్, ఉపసర్పంచ్ బోనాల తిరుపతి పాల్గొన్నారు.



# రాజన్న సన్నిధిలో పోటెత్తిన భక్తులు

**సూర్య వేములవాడ**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం దర్శనానికి పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఏడు గంటల సమయం పట్టింది. ప్రాంగణంలోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్ లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.



## కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ప్రతి సోమవారం నాడు మాత్రమే స్వీకరించబడును

**- పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి తేదీ 16-03-2024. శనివారంనాడు అధికారికంగా లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడిన విషయం విదితమే. కావున ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని , కావున బాధితుల నుండి ఫిర్యాదుల స్వీకరణ కరీంనగర్ కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ప్రతి సోమవారంనాడు మాత్రమే స్వీకరించబడును.



ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఈ నియమం అమలవుతుంది. ఇకముందు కమీషనరేట్ కంప్లైంట్స్ సెల్ నందు ఫిర్యాదు చేయదలచిన బాధితులు నుండి ప్రతి సోమవారం నాడు మాత్రమే వారి ఫిర్యాదులు స్వీకరించబడునని, కావున ప్రజలు సహకరించాలని పోలీస్ కమీషనర్ కోరారు.

# వేమునూర్ పంప్ హౌస్ మోటార్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్

## - మాజీ మంత్రి ఏనాడు రైతుల సాగు నీటి గురించి శాశ్వత పరిష్కారం ఆలోచించలేదు

సూర్య ఎండపల్లి



వేమునూరు పంప్ హౌజ్ ను సోమవారం రోజున మండల నాయకులతో కలిసి ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ధర్మపురి నియోజక వర్గ ప్రాంత ప్రజలకు త్రాగు మరియు సాగు నీరు అందించే విషయంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,తాను ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తన ప్రాంత సాగు నీటి విషయాన్ని తీసుకువెళ్లడం జరిగిందని, ఎస్ ఆర్.ఎస్.పి లో నీటి మట్టం తక్కువగా ఉండటం వలన రైతులకు సాగు నీరు అందించే విషయంలో కొంత సమస్య ఏర్పడటం జరుగుతుందనీ, లక్ష్మణ్ కుమార్ అన్నారు. వేమునూర్ పంప్ హౌజ్ కు మరమ్మ తులు పూర్తిచేసి తిరిగి ప్రారంభించినందుకు సంబంధిత అధికారులకు అభినందనలు తెలు పుతున్నామని, లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏనాడు రైతుల సాగు నీటి గురించి ఆలోచి ంచలేదు,సాగు మరియు త్రాగు నీటి విషయంలో శాశ్వత పరిష్కారం విషయంలో ముఖ్య మంత్రి ని కలిసి మాట్లాడుతామని, ఎల్లంపెల్లి మరియు కాలేశ్వరం లింక్ 2 లో కూడా తమ ప్రాంత నీటి వాట తీసుకున్న తర్వాతే పైకి నీటిని తీసుకువెళ్ళనిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్ర మంలో వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేదర్ రెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి, గుండేటి జితేందర్ రెడ్డి, రంగు తిరుపతి, రాజిరెడ్డి,ప్రదీప్ రెడ్డి, పూదరి రమేష్, సోమిశెట్టి రమేష్, బాలసాని మల్లేశం, గాజుల విజయ్, గుమ్మల వెంకటేష్,వెంకటస్వామి,గెల్లు శ్రీనివాస్, మన్నే జితేందర్, గంగాధర్, మహేష్, సురేష్, లింగారెడ్డి,అనిల్ రెడ్డి, పాల్గొన్నారు .నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య మల్యాల



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పసుపులేటి శ్రీకాంత్ ఇటీవలరోడ్డు ప్రమాదంలో మరణించగా సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ .5 వేల ఆర్థిక సహాయం అందజేశారు వారి వెంట మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ యువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ గౌడ్ కొలకాని మారుతి నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు

## పది పరీక్షలకు పటిష్ట బందోబస్తు. సిఐ అర్.కృష్ణ

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పెద్దపెల్లి సిఐ ఆర్. కృష్ణ తెలిపారు. ఏసిపి జి కృష్ణ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని పేర్కొన్నారు. సెంటర్ లోకి మొబైల్ ఫోన్లు అనుమతించబోమని స్పష్టం చేశారు. సిఐ వెంట ఎస్సై లక్ష్మణరావు, రూరల్ ఎస్సై మల్లేశం, సిబ్బంది ఉన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గా ఎం సురేంద్ర కుమార్

సూర్య జగిత్యాల అర్బన్



జగిత్యాల జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్గా ఏం సురేంద్ర కుమార్ సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. గతంలో కరోనా కాలపరిమితికి ముందు జగిత్యాల లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా కొన్ని సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ క్రమంలో వేరే జిల్లాకు బదిలీ అయి చివరకు కామారెడ్డిలో అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి పొంది అనతి కాలంలోనే జగిత్యాల లో అసిస్టెంట్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భవనిర్మాణ కార్మిక శాఖ నుంచి పొందే అన్ని సేవలు నిరవదికంగా సాయ శక్తుల అందిస్తామని, ఏ సమస్యలు ఉన్నా, భవన నిర్మాణ కార్మిక సేవలపై సందేహాలు ఏమున్నా సంబంధిత కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని అవగాహన కల్పించడంలో ముందుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## బాల నృత్యకారినిని అభినందించిన బిజెపి నాయకులు

సూర్య,రాయికల్



జగిత్యాల జిల్లా కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభలో రాయి కల్ మండలంలోని రామా జీపేట గ్రామానికి చెందిన బాల నృత్యకారిణ బొమ్మ కంటి అంజ నశ్రీ తన కూచిపూడి నృత్యంతో అందరినీ ఆకట్టుకుంది. వికలాంగురాలు అయినప్పటికీ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా నాట్యాన్ని ప్రదర్శించడంతో సభకు వచ్చిన అతిథులు అంజన శ్రీ ని అభినందించారు. ఈ సందర్భంగా స్టేజి ముందు ఉన్న నృత్యకారుని అంజనాలు చూసి ప్రధానమంత్రి మోడీ శక్తి స్వరూప బనికే మేరకు ఆశీర్వాద్ దేనికేలీఏ ఆయా హై అని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి,బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల తిరుపతి జిల్లా రైతు సంఘం నాయకులు మంగళారపు లక్ష్మీనారాయణ, మండల బిజెపి నాయకులు అంజనశ్రీనీ అభినందించారు.

## హర్షం వ్యక్తం చేసిన ఆర్య వైశ్య సంఘం

### - ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు పాలాభిషేకం

సూర్య ఎండపల్లి



మండల కేంద్రంలోని రాజారాంపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినం దుకు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా ఆర్యవైశ్యులను మోసం చేసి కాలం వెళ్ళ దీసాయని,కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరూపించుకోవడం జరిగిందని కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్య వైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా, గంప సంతోష్, గుంత సంతోష్, రేణికుంట సతీష్, చిట్టిమల్ల రమేష్, యంసాని రమేష్, కాచం చంద్రశేఖర్, మల్యాల శ్రీనివాస్, సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పది పరీక్షలు ప్రారంభం

సూర్య, రాయికల్

రాయికల్ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షలు రాసేం దుకు హాజరయ్యారు. మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఉండగా, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ రాయికల్ లో 150 మంది విద్యార్థులు,ప్రగతి హై స్కూల్ సెంటర్లో 248 మంది విద్యార్థులు హాజరవ్వగా,ఒకరు గైర్హాజర య్యారు.జడ్.పి.హెచ్.ఎస్ భూపతిపూర్ సెంటర్లో 135 మంది విద్యార్థులు, జడ్.పి.హెచ్.ఎస్ అల్లిపూర్ సెంటర్లో 216 మంది విద్యార్థులు హాజర య్యారు. రాయికల్ మండలంలో మొత్తం 750 విద్యార్థులకి 749 విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి తెలిపారు.

## నేటి నుండి తక్కళ్లపల్లి లో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

సూర్య - కథలాపూర్



నేటి నుండి తక్కళ్ళపల్లి లో శ్రీ ఆండాళ్ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నట్లు సోమ వారం ఆలయ కమిటీ నిర్వాహ కులు తెలిపారు. మంగళ వారం పున్యహ వచనం,అంకురార్పణ, గరుడ కళ్యాణం,ద్వాజరోహనం, బుధవారం సుప్ర బాత సేవ, ఆభిషేఖం, హోమం, అస్ట బలి, గురు వారం నిత్య ఆర్చన,హోమం,నివేదన,బలి ప్రదానం, హారతి, తీర్ద ప్రసాద వినియోగం, మధ్యాహ్నం సామూహిక సత్యనారాయణ వ్రతం, సాయంత్రం సూర్య ప్రభ వాహన సేవ, శుక్రవారం నిత్య అర్చన,హోమం, నివేదన, కుంకుమ పూజ, సాయంత్రం నిత్య హోమం, హంస వాహన సేవ, శనివారం సుప్ర బాత సేవ, కాముడు కాల్చుట, సాయంత్రం నిత్య హోమం, గజ వాహన సేవలో స్వామి వారి గ్రామ పర్యటన, ఆది వారం సుప్ర బాత సేవ, నిత్య అర్చన, హోమం, నివేదన, గరుడ వాహన సేవ, ఉదయం నుండి భక్తులకు మహా అన్న దాన కార్యక్రమం, సాయంత్రం డోలోత్సవం, వసంతోత్సవం, ఆనంతరం బంతులాట తదుపరి హెచ్చరికలు రాత్రి రథ హోమం, సోమవారం ఉదయం రథా రోహణం కొబ్బరి కాయలు కొట్టుట, స్వామి వారి రథ ఊరేగింపు ఆనంతరం స్వామి వారికి ఆభిశేఖం, వారి ఆలయ ప్రవేశం,తిరుమంజనం, పూర్ణ హూతి చక్ర తీర్థం, మంగళ వారం నాగవెల్లి దేవాతోద్వాసన,ద్వాజరోహణం, బలి ప్రదానం, గ్రామ బలి, సాయంత్రం సప్త వర్ణాలు, ఏకాంత సేవ ఉత్సవ పరిసమాప్తి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ జాతరకు చుట్టూ ప్రక్క గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు జిల్లా సత్యం తెలిపారు .

## నల్ల బ్యాడ్జీలతో మండల పరిషత్ అధికారులు నిరసన



సూర్య,రాయికల్

నాగర్ కర్నూల్ జిల్లా కొడేరు మండలములో జరిగిన సంఘటనకు నిరసనగా రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం యందు అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కోడేరు మండలంలో ఎంపీపీ,స్థానిక ఎంపీఓపై దాడి చేయడం హేయనీయమని అన్నారు. విధి నిర్వహణలో ఉండగా తమ విధులకు ఆటంకం కలిగిస్తూ,తన ఛాంబర్ లోనికి రావాలని హుకుం జారీ చేసి ఎంపిఓ శ్రావణ్ కుమార్ పై,ఎంపీపీ కొండ రాధా తన కాలి చెప్పుతో దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా కేసు నమోదు చేసి ఎంపీపీ కొండా రాధాను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమములో ఎంపీడీవో బి చిరంజీవి, ఎంపీఓ కె సుష్మ,పర్యవేక్షకులు వేణు మాధవ్, మండల పరిషత్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పూడూర్ - కొడిమ్యాల బీట్ రోడ్డు పనులు తొందర్లోనే చేపడుతాం

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య కొడిమ్యాల



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామం నుండి కొడిమ్యాల మీదిగా వయా డబ్బుతిమ్మాయ్యపల్లి-జగిత్యాల వరకు 5.40, ఐదు కోట్ల నలభై లక్షలతో బీట్ రోడ్డు మరమ్మత్తుల కోస మంజూరు అయ్యి పెండింగ్ లో ఉన్న పనులను తొందర్లోనే చేపడుతాం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూడూర్ - కొడిమ్యాల మధ్య అప్పారావుపేట గ్రామం లో పాడైపోయిన రోడ్డును పరిశీలించి ఆర్అండ్ బి అధికారులతో మాట్లాడారు. నిత్యం రద్దీ ఉండే కొడిమ్యాల - పూడూర్ రోడ్డు గుంతలు గుంతలు ఉండటం వలన ప్రయా ణికుపి ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి అతి తొందర్లోనే పనులు ప్రారంభించి పూర్తి చెయ్యాలని అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువెరీ నారాయణ గౌడ్, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగా రావు, మాజీ కే, డి,సి,సి,బి డైరెక్టర్ గుడి మల్లిఖార్జున్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి మాజీ సర్పంచులు ఐలయ్య, ప్రభాకర్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు కాడారి మల్లేశం, భూషన్ రెడ్డి,నాయకులు గడ్డం చంద్రమోహన్ రెడ్డి,జామల్పూరి రాజేందర్ రాఘవ రెడ్డి, చంద్రారెడ్డి, ప్రసాద్, జితేందర్ రెడ్డి,,రాజు, మ్యాక శ్రీను, మల్లేశం,కిషన్ రెడ్డి, దోమకొండ నర్సయ్య,ప్రశాంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్,నాగార్జున్, కవ్వం మధు, మహేష్,రంజిత్, సన్నీ,తదితరులు పాల్గొన్నారు.

# కళలకు నిలయం కోరుట్ల

**సూర్య -కోరుట్ల టౌన్**

కోరుట్ల ప్రాంతం కవులకు, కళాకారులకు నిలయమని సినీ గేయ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్'తేజ అన్నారు. భారతీ సాహిత్య సమితి స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని సినారే కళా భవనంలో 3 రోజులుగా జరుగుతున్న ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ముగింపు సభలో ప్రధాన వక్తగా పాల్గొన్న అశోక్'తేజ మాట్లాడుతూ కోరుట్ల, మెట్టుపల్లి ప్రాంతాల్లో డాక్టర్ అందె వెంకటరాజం, శ్రీగాదె శంకరకవి, మురళీమోహనాచార్య వంటి కవి పండితులతో పాటూ ఎందరో కళాకారులు తమదైన శైలిలో ప్రతిభను కనబరిచారన్నారు. సామాజిక చైతన్యంలో సాహిత్యం పాత్ర చాలా కీలకమైందని అశోక్ తేజ అభివర్ణించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించే సంస్కృతి పిల్లలకు చిన్ననాటి నుండే అలవాటు చేయాలని, తాను ఎంత ఎత్తుకు ఎదిగిన సాహిత్యంలో తనకు కోరుట్ల ప్రాంతం తల్లి లాంటిదని, తనకు మార్గదర్శనం చేసిన ఈ గురువులను ఎన్నటికీ మరిచిపోలేనని అశోక్'తేజ పేర్కొన్నారు. తన 30 సంవత్సరాల సినీ జీవితంలో 19 వందల సినిమాలకు 4 వేలకు



పైగా పాటలు రాశానని వివరించారు. తాను సాధించిన విజయంలో ఈ ప్రాంతంలోని తన గురువుల, మిత్రుల పాత్ర తప్పక ఉందని అశోక్'తేజ తన పాత జ్ఞాపకాలను సభాముఖంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ సమాజంలో కవులు, కళాకారుల సాహిత్యం మంచి ప్రభావం చూపుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాహిత్యం పాత్ర గొప్పదన్నారు. ఇటీవల కాలంలో యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను కోల్పోతున్న విషయంగా అశోక్'తేజ ఒక సందేశాత్మక పాట రాయాలని కోరారు. కోరుట్ల ప్రాంతంలో భారతీ సాహిత్య సమితి చేస్తున్న సాహిత్య సేవలు అభినందనీయమని నర్సింగరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్ష, కార్యదర్శులు కంజర్ల రామాచార్య, బట్టు హరికృష్ణలు మాట్లాడుతూ భారతీ సాహిత్య సమితి పుట్టి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా జరిగిన 3 రోజుల ఉత్సవాల్లో మొదటి రోజు 'కవిగాయక సమ్మేళనం' రెండవ రోజు 'అష్టావధానం' మూడో రోజు సినీ గేయ రచయిత అశోక్ తేజకు 'స్వర్గీయ వరదాచార్యుల స్మారక పురస్కార ప్రదానం' కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కోరుట్ల ప్రాంతంలో మరింతగా సాహిత్య సేవలు అందించడానికి సమితి ఎల్లవేళలా ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా సాహిత్య సమితి వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ అందె వెంకటరాజం రచించిన 'నింబగిరి నరసింహ శతకం' అనే పుస్తకాన్ని అశోక్ తేజ, నర్సింగరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆడెపు కమల మధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం, నిర్వాహకులు అందె రాజేంద్ర, రాజోజు భూమేశ్వర్, బ్రహ్మన్నగారి శంకరశర్మ, అందే శివప్రసాద్, ఆడెపు శేఖర్, కల్వకోట చంద్రప్రకాష్, రాస భూమయ్య, తత్వాది మాధవి రాజేంద్రప్రసాద్, గోనె శ్రీహరి, వనపర్తి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు.

**సూర్య,కరీంనగర్ రూరల్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు సిల్వరో జోన్ ఫౌండే షన్ అంతర్జాతీయ సైన్స్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించారు, స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ నరేందర్ రెడ్డి అభినంది ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ చాలా కీలకమని వారికి పలు పోటీ పరీక్షలలో జయకేతనం ఎగురవేయడానికై ఉపకరిస్తుందని తెలిపారు, సిల్వరోజోన్ ఫౌండేషన్ వారు నిర్వహిం చినటువంటి అంతర్జాతీయ సైన్స్ ఓలంపియాడ్ లో పాఠశాలకు చెందినటు వంటి గడ్డం విహాన్ రెడ్డి, 3వ తరగతి, కె. అమ్షాన్ రెడ్డి, 5వ తరగతి, జి. అశ్రునయూ రెడ్డి, 5వ తరగతి, సిద్విక్ నార్ల, 6వ తరగతి, అమాన్ ఉల్లా భేగ్ మిర్జ, 6వ తరగతి, టి. అమిత్విక్రమ్, 7వ తరగతి, పి. అన్షాల్, 7వ తరగతి, పి. అభినవ్ సహస్ర, 8వ తరగతి, కె. తనీష్ రెడ్డి, 8వ తరగతి, బి. ఆధ్యారెడ్డి, 8వ తరగతి మొదలగువారు పథకాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వైద్యులను రోగులు భగవంతుడితో పోలుస్తారు

**- మానవతా దృష్టితో సేవలందించాలి...**

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**

**సూర్య శంకరపట్నం**



వైద్యులను రోగులు భగవంతుని వలె కనబడతారని ప్రతి ఒక రోగికి మానవతా దృక్పథంతో వైద్య సేవలందించి రోగుల గుండెల్లో వారి కుటుంబాల్లో చిరకాలం భగవంతుడు వలె నిలిచే విధంగా ఉండాలని. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వైద్యులకు సూచించారు. సోమవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండల కేంద్రంలో కరీంనగర్ టు వరంగల్ హైవే ప్రక్కన ఉన్న 24 గంటలు వైద్య సేవలు అందించు వీనస్ ఆసుపత్రి మొదటి సంవత్సర వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. అన్ని వృత్తుల కన్న వైద్య వృత్తి ఎంతో విలువైందని. ఎంతో గొప్పదని ప్రాణం పోసే వైద్యులను దైవమూర్తులతో సమానంగా రోగులు పోలుస్తారని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సకాలంలో వైద్య సేవలు అందించి రోగుల ప్రాణాలను కాపాడి వారి గుండెల్లో కుటుంబ సభ్యుల మనసులో చిరకాలం నిలవాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీనస్ హాస్పిటల్ డాక్టర్స్ మండల పార్టీ అధ్యక్షుడు బసవయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, మత్స్య గిరింద్ర స్వామి చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి ,మాజీ సర్పంచ్ పల్లెపాపిరెడ్డి కాంగ్రెస్ నాయకులు బండారి తిరుపతి, లింగంపల్లి మల్లారెడ్డి ,మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి ,మెట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గుట్ట మధు, మహిళా నాయకురాలు కవ్వ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ద్వారా మానవీయ విలువలు జీవన నైపుణ్యాలు అభివృద్ధి






**సూర్య కొడిమ్యాల**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా నేడు మూడవరోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉదయం శ్రమదాన కార్యక్రమంలో భాగంగా కొడిమ్యాల బస్ స్టేషన్ దాని పరిసరాలలో గల పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. అంబేద్కర్ విగ్రహం ఆవరణలో మొలచిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం మధ్యాహ్నం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ జిల్లా మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. మురళి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను జీవన నైపుణ్యాలు మానవీయ విలువల ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. సామాజిక అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర కీలకమని కొనియాడారు. ఈ శిబిరాల్లో పాల్గొనడం ద్వారా శ్రమ విలువను తెలుసుకుంటూ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవచ్చు అన్ని అన్నారు. జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు వి. రాంరెడ్డి మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధి దాని ప్రాముఖ్యత గూర్చి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ గోపికృష్ణ, కే సతీష్ కుమార్, కొడిమ్యాల గ్రామం మాజీ ఉపసర్పంచ్ జి జీవన్ రెడ్డి, ఆదిరెడ్డి, సీనియర్ వాలంటీర్లు ఎం.రవి చందర్, యు.ఆదిత్య,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో పోషణ పక్షోత్సవాలు:

**సూర్య మేడిపల్లి/బీమారం**



బిపోషణ పక్షోత్సవాలలో భాగంగా మేడిపల్లి, బీమారం సెక్టార్ లలోని వల్లంపల్లి, మాచాపూర్, దమ్మన్నపెట్, మన్నెగూడం, రాజలింగం పేట్, పొరుమల్ల, బీమారం, కట్లకుంట, గోవిందారం, రంగాపుర్, మొత్కురావుపేట్, గ్రామాలలో సోమవారం రోజు ఖేల్ ఔర్ పడో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా పిల్లలకు ఆట పాట లతో విద్యనందించటం జరుగుతుందని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సీ డీ పీ ఓ వీర లక్ష్మి,సూపర్ వైజర్ భాగ్య లక్ష్మి,అంగన్వాడీ టీచర్ లు బాల భారతి,గంగజమున,లక్ష్మి,వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్,ఆయాలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపీఓపై దాడిన ఖండిస్తూ నిరసన



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిషత్ లో విధులు నిర్వహిస్తున్న ఎంపి ఓ పై, ఎంపీపీ దాడిని నిరసిస్తూ సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు కంకణాల రాజేష్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి దాడి చేసిన ఎంపీపీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపీపీ నూనేటి సంపత్ మద్దతు తెలిపారు, ఎంపీడీవో కలకోటి రామమోహన చారి ,ఎంపిఓ గోవర్ధన్, మాజీ సర్పంచ్ గోనె శ్యామ్, నాయకులు బోళ్ళమల్ల శంకర్, పి ఆర్ ఏ ఈ మల్లేశం, సూపరిండెంట్ పోలు సురేష్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవీందర్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ మండల అధ్యక్షుడు కంకణాల రాజేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య కోనరావుపేట (02)**

కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన పంబాల భూమయ్య కరెంట్ షాక్ తో ఇటీవల మరణించిగా, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం కాంగ్రెస్ నాయకులు అందజేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎక్కల దేవి శ్రీనివాస్, నాయకులు నందు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చొక్కాల దేవయ్య , తిక్కల సునీల్, దేవేందర్, పోశయ్య, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప సభకు తరలిన బీజేపీ శ్రేణులు

**సూర్య కోనరావుపేట**



జగిత్యాలలో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభకు సోమవారం కోనరావుపేట మండల వ్యాప్తంగా బీజేపీ నాయకులు తరలివెళ్లారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న జగిత్యాల సంకల్ప సభకు బిజెపి మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాడి సురేందర్ రావు తో పాటు, నాయకులు తిరుపతి, నాగరాజు, మోహన్,మహేష్, తదితరులు భారీగా తరలివెళ్లారు.

## కొదురుపాకలో పోలీస్ చెక్ పోస్ట్

**సూర్య బోయినపల్లి.**



బోయినపల్లి మండలం కొదురు పాక వద్ద సోమ వారం ఎస్పీ ఆదేశాలతో పోలీసు చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. భారత ఎన్నికల సంఘం సాధారణ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమాలు అమల్లోకి వచ్చినందున రాజన్న సిరిసిల్ల జిల్లా బార్డర్ పోలీస్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికలవేళ ఓటరు ప్రలోభలకు గురి చేసేందుకు డబ్బు మద్యం ఇతర సామాగ్రి పంచే అవకాశం ఉంటుంది. అదేవిధంగా అక్రమ రవాణా కూడా ఉంటుంది వీటిని అడ్డుకోవడం కోసం చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ఎన్నికలవేళ ఓటరు ప్రలోభలకు గురి చేసేందుకు డబ్బు ,మద్యం, ఇతర సామాగ్రి పంచే అవకాశం ఉంటుంది .అదేవిధంగా అక్రమ రవాణా కూడా ఉంటుంది వీటిని అడ్డుకోవడం కోసం చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఎలక్షన్స్ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

